


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 317 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 26 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

# పదవులను సేవగా భావించండి

- అహంకారం ప్రదర్శించకుండా చూడండి
- కార్పోరేషన్ ఛైర్మన్లకు సిఎం చంద్రబాబు హితవు

**అక్షర విజేత, అమరావతి,**
నూతనంగా ఎంపికైన కార్పొరేషన్ల ఛైర్మన్లకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. నామినేటెడ్ పదవులు పొందిన వారితో ఏపీ సచివాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్డీయే ప్రభుత్వంలో పదవిని అహంకారంగా భావించకుండా బాధ్యతతో మెలగాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సీఎం చంద్రబాబు వారికి దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'ఎన్డీయే ప్రభుత్వంలో పదవి అనేది బాధ్యత. మనలో ఎక్కడా అహంకారం కనిపించకూడదు. ఏ పదవిలో ఉన్నా ప్రజా సేవకులమనే గుర్తు పెట్టుకోవాలి. ప్రజల కంటే మనం ప్రత్యేకమని భావించ కూడదు. మన నడవడిక, తీరు ప్రజలు గమనిస్తారు. మన ప్రతి కదలికా, మాటా, పని గౌరవంగా, హుందాగా ఉండాలి. ముందుగా చెప్పినట్లు మూడు పార్టీల వారికి పదవులు ఇచ్చాం. మొన్నటి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేకమైన విధానాన్ని పాటించాం. మంచి ఫలితాలు వచ్చాయి. నేడు నామినేటెడ్ పదవుల విషయంలో మంచి కసరత్తు చేసి పదవులు ప్రకటించాం. ఫేజ్- 1లో ముందుగా కొందరికే పదవులు ఇవ్వగలిగామని అన్నారు. ఇంకా నామినేటెడ్ పోస్టులు ఉన్నాయి. కొందరు నాయకులు తొందర పడుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. మన

2



# తిరుమలపై జగన్ మరో నాటకం

- ఆలయాల్లో పూజలంటూ మోసం చేసే యత్నం
- తిరుమల వెళ్లేముందు డిక్లరేషన్ ఇవ్వాలి
- మంత్రి పయ్యావుల కేశవ్ డిమాండ్



**అక్షర విజేత, అమరావతి,**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తిరుమల లడ్డూ వివాదం తీవ్ర దుమారం రేపుతోంది. అధికార, ప్రతిపక్ష నేతల ఆరోపణలతో వివాదం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. నెయ్యి నిర్ధారణ పరీక్షల్లో లడ్డూ ప్రసాదానికి కల్తీ నేతిని వాడారని ఆధారాలతో సహా రుజువైనా వైసీపీ నేతలు బుకాయిస్తున్నారు. దీనిపై ఫ్యాన్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నేతలపై కూటమి శ్రేణులు, భక్తులు, ఏపీ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ సీఎం జగన్‌పై ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా మండిపడ్డారు. అపచారం చేసి అడ్డంగా దొరికిపోయినా జగన్‌లో మార్పు రావడం లేదంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..'వైసీపీ ఎమ్మెల్యే జగన్ సెప్టెంబర్ 28న తిరుమలకు వెళ్లి పూజలు చేయాలని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆయన తిరుమలకు వెళ్లి పూజలు చేస్తారంట. ఇంత అపచారం చేసినా జగన్‌లో మార్పు రాలేదు. దురాలోచనలూ మానలేదు. తిరుమల లడ్డూ ప్రసాదం వివాదం ఆయనకు ఓ రాజకీయ ఆట. కానీ నాతో సహా కోట్ల మంది భక్తులకు ఇది సెంటిమెంట్. జగన్ చేసిన పాపాలు ఇక చాలు. కల్తీ నెయ్యి లడ్డూల్లో వినియోగించింది నిజం.. అపచారం జరిగిందనేది పచ్చి నిజం. జగన్ ఓ అబద్ధం.. ఆయన చేసే పూజలూ అబద్ధం. గతంలో ఉన్న లడ్డూ నాణ్యతేంటి.. ఇప్పుడున్న లడ్డూ నాణ్యతేంటని తిరుమలకు వచ్చే ఆయణ్ని భక్తులు నిలదీయాలి. అప్పుడే వాస్తవాలు నిగ్గు తేలుతాయి. ఏపీలో పాలకుడు మారడం వల్లే తిరుమలలో జరిగిన పాపాలు బయటకు వస్తున్నాయి. తిరుమల మహాద్వారం నుంచి

2

# చంద్రబాబు ముందస్తు చర్యలతో ప్రాణనష్టం జరగలేదు

- విజయవాడ వరదల్లో బాబు పనితీరు అద్భుతం
- మోడీ, బాబులు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం,అక్షర విజేత,**
:విజయవాడ వరదల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన సేవలు, తీసుకున్న చర్యలు అద్భుతంగా పని చేశాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. వరదలకు సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాల వల్లే పెద్దఎత్తున ప్రాణనష్టం తప్పిందన్నారు. సూపర్



2లో

28న కాలినడకన
# తిరుమలకు జగన్
- ఆలయాల్లో పూజలకు వైసిపి పిలుపు



2

# బాలుకు తమిళనాడు సర్కార్ అరుదైన గౌరవం

- కాందార్ నగర్ మెయిన్ రోడ్డుకు 'ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం' పేరు



**చెన్నై, అమరావతి,**
గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యానకు తమిళనాఉ ప్రభుత్వం అరుదౌన గౌరవం ఇచ్చింది. చెన్నై నుంగంబాక్కంలోని కాందార్ నగర్ మెయిన్ రోడ్డుకు 'ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం' పేరు పెట్టనున్నట్లు సీఎం స్టాలిన్ ప్రకటించారు. ఇక నుంచి ఆ రహదారిని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం రోడ్‌గా వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌వేదికగా పోస్ట్ పెట్టారు. సీఎం స్టాలిన్ నిర్ణయం పట్ల ఎస్పీబీ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తన గానంతో ఎంతో మంది శ్రోతలను అలరించిన గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం. ఆయన మన మధ్య లేకపోయినా, ఆయన పాడిన పాటలు అజరామరం. అలాంటి గాయకుడికి తమిళనాడు ప్రభుత్వం అరుదైన గౌరవాన్ని ఇచ్చింది.

# వరద సమయంలో ఉద్యమస్ఫూర్తితో పనిచేశాం

- ప్రజల కష్టాల్లో అందరు ఒక్కటై పనిచేశారు
- సిఎం సహాయనిధికి భారీగా చేయూత
- 400కోట్ల సాయం అందిందన్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, అమరావతి,**
వరద సమయంలో అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో ముందు కెళ్లినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. విజయవాడలో వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'పెద్ద విపత్తు కలిగినప్పుడు అందరం ఒక్కటై పనిచేయగలిగాం. ఒకవైపు వర్షపు నీరు వస్తుంటే.. మరోవైపు బుడమేరు నీరు పోటెత్తింది. అధికార యంత్రాంగంతో పాటు నేను స్వయంగా బురదలో దిగాను. తక్కువ సమయంలో విపత్తు నుంచి బయటపడగలిగాం. విరాళాల కోసం రాష్ట్రప్రజలంతా బ్రహ్మాండంగా స్పందించారు. వరద బాధితులకు సాయం చేద్దామని పిలుపునిస్తే



2

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# పదవులను సేవగా భావించండి

పార్టీలో క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తామని గుర్తుపెట్టుకోవాలి. ఎమ్మెల్యే, ఎంపీ టిక్కెట్ ఇవ్వలేకపోయిన వారికి మొదటి లిస్టులో కొంతవరకూ అవకాశం కల్పించాం. కష్టపడిన వారికి మొదటి లిస్టులో ప్రాధాన్యం ఇచ్చాం. మిగిలిన వారికీ అవకాశాలు వస్తాయి. అంటే.. మిగిలిన వారు పనిచేయలేదని అర్థం కాదు. పార్టీ కోసం జైలుకు వెళ్లిన వారు, ఆస్తులు కోల్పోయిన వాళ్లు, కేసులు ఎదుర్కొన్న వారు ఉన్నారు. పార్టీకి ఎవరు ఎలా పనిచేశారో నా దగ్గర పూర్తి సమాచారం ఉంది. టీడీపీ కోసం నిరంతరం పనిచేసిన వాళ్లూ ఉన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం చెయ్యాలనే విషయంలో స్పష్టంగా ఉన్నాం. కష్టపడిన ఏ ఒక్కరినీ విస్మరించం అని హామీ ఇచ్చారు. నామినేటెడ్ పదవుల విషయంలో సామాజిక న్యాయం పాటించాం. జనాభా దామాషా లెక్కన బీసీలకు నామినేటెడ్ పదవుల్లో ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. మీకు కేటాయించిన విభాగాలను ముందుగా బాగా స్టడీ చేయండి. ఏ కార్యక్రమాలు చేపట్టవచ్చనే విషయాలపై లోతుగా కసరత్తు చేయండి. పెట్టుబడులు తీసుకురావడం, పరిశ్రమల ఏర్పాటులో ఏపీఐఐసీ పాత్ర కీలకం. మౌలిక సదుపాయాల కల్పనతో పెద్దపెద్ద కంపెనీలను తీసుకురావచ్చు. మనం పరిశ్రమల కోసం భూములు సేకరిస్తే గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు వాటిని కేటాయించి లక్ష్యం నెరవేరకుండా చేసింది. పరిశ్రమలు వస్తే ఉపాధి, ఉద్యోగాలు వస్తాయి.

# తిరుమలపై జగన్ మరో నాటకం

సీఎం వెళ్లే అవకాశమున్నా చంద్రబాబు మాత్రం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే దర్శనం చేసుకుంటున్నారు. స్వామివారి మీద జగన్‌కు నమ్మకం లేదు. ఉందని ఆయన చెప్తున్నారు. అయితే దీనిపై ఆయన డిక్లరేషన్‌పై సంతకం చేయాలి. జగన్ చేసిన తప్పులకు భక్తులు ప్రాయశ్చిత్తం చేసుకుంటున్నారు. ప్రజల మనోభావాలతో ఆడుకుంటుంది చాలు. కమిటీ వేయడం మాత్రమే సీఎం చేస్తాడని, టీటీడీ పాలనతో సీఎంకు సంబంధం లేదని జగన్ చెబుతున్నారు. అదే నిజమైతే జగన్ ప్రభుత్వంలో అమలు చేసిన రివర్స్ టెండరింగ్ తిరుమలలో ఎందుకు అమలు చేశారు?. టెండర్లలో పాల్గొనేందుకు అవసరమైన అర్హతలను సడలించాలని టీటీడీపై జగన్ ఒత్తిడి తీసుకురాలేదా? అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలోని ఓ బోర్డు మెంబర్ నెయ్యి వ్యవహారంపై అనుమానాన్ని వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. తక్కువ ధరకు స్వచ్ఛమైన నెయ్యి ఎలా వస్తుందని నార్త్ ఇండియన్ మెంబర్ లేవనెత్తితే నాటి ఈవో ధర్మారెడ్డి, ఛైర్మన్ భూమన అతని నోరు మూయించారు. వెంకన్న సన్నిధిలో దోపిడీ చేస్తే శిక్ష తప్పదు. స్వామివారి సొమ్మకు ఆశపడిన వారి పరిస్థితి ఏమవుతుందో అందిరికీ తెలుసు. గతంలో ఇలాంటి ఘటనలు చాలానే జరిగాయి. వేంకటేశ్వరస్వామి సొమ్ము దోచుకున్న వారు.. దాన్ని అనుభవించకుండానే అనేక అనారోగ్య సమస్యల బారిన పడ్డారు. అలాంటి పరిస్థితులు తెచ్చుకోవద్దు. జరగని అపచారాన్ని జరిగిందని చెప్పడానికి మాకేం అవసరం. జగన్‌కు దేవుడి మీద నమ్మకం లేకపోవడం వల్లే ఇంత పెద్ద అపచారం చేశారని అన్నారు.

# వరద సమయంలో ఉద్యమస్ఫూర్తితో పనిచేశాం



అంతా ముందుకొచ్చారు. సీఎం సహాయనిధికి రూ.400 కోట్లు రావడం ఒక చరిత్ర. నాతో పాటు ఉద్యోగులంతా 11 రోజుల పాటు నిర్విరామంగా పనిచేశారు. వరద నీటిలో బాధితులకు అన్నిరకాల సాయం అందించే ప్రయత్నం చేశాం. బుడమేరుతో పాటు ప్రకాశం బ్యారేజీకి ఈస్థాయిలో వరద ఎప్పుడూ రాలేదు. 11.90 లక్షల క్యూసెక్కుల గరిష్ఠ వరద సామర్థ్యం ఉంటే 11.47 లక్షల క్యూసెక్కుల వరదనీరు వచ్చింది. గత పాలకుల నిర్లక్ష్య వైఖరితో విజయవాడ వరద ముంపునకు కారణమైంది. కలెక్టర్ కార్యాలయంలోనే మకాం వేసి పరిస్థితి పర్యవేక్షించా. మొట్టమొదటిగా సింగ్ నగర్ వెళ్లి పరిస్థితి పరిశీలించి ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడి బోట్లు, హెలికాప్టర్లు తెప్పించాం. పెద్ద సంఖ్యలో ఆహార పొట్లాలు, నీటి బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశాం. సహాయక చర్యల్లో 780 పొ÷-లకెయిన్లు పని చేశాయి. 75 వేల ఇళ్లను, 331 కిలోమీటర్ల మేర రహదారులను ౖ÷ర్ ఇంజిన్లు శుభ్రపరిచాయి. మొత్తం వర్షాలు, వరదల కారణంగా 47 మంది మృతి చెందారు. ఇప్పటివరకు రూ.400 కోట్ల మేర సీఎం సహాయ నిధికి డబ్బులు వచ్చాయి. చిన్నా పెద్దా అందరూ స్పందించారు. సంఘటితంగా ఉంటే ఎలాంటి విపత్తు అయినా ఎదుర్కొంటాం. రూ.602 కోట్లు ఇప్పటివరకు బాధితులకు విడుదల చేశాం. ఇందులో రూ.400 కోట్లు దాతలు ఇచ్చినవే. మొత్తం నష్టం రూ.6,800 కోట్ల మేర జరిగింది. 16 జిల్లాలు ప్రభావితం అయ్యాయి. మొత్తం 4 లక్షల మందికి ఆర్థిక సాయం అందించాం. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కిరాణ దుకాణాలు, తోపుడు బండ్లకు సహాయం చేస్తున్నాం. నష్టపోయిన పంటలకు సాయం అందిస్తున్నాం. ఇళ్లు మునిగిన వారికి రూ.25 వేలు చొప్పున, మొదటి అంతస్తులో ఉన్న వారికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం చేశామని చంద్రబాబు తెలిపారు.

## సనాతన ధర్మ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి...

**అక్షరవిజేత,భీమవరం:**



హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం హిందువులంతా ఏకం కావాలని, తిరుపతి లడ్డుపై జరుగుతున్న విషయంపై అందరూ ఖండించాలని, విచారణ జరిగే వరకు ఉద్యమించాలని హిందూ ధర్మ పరిరక్షణ సభ్యులు గన్నాబత్తుల శ్రీనివాస్, దాట్ల రంగరాజు, కోటికలపూడి ఫణిబాబు, వబిలిశెట్టి రామకృష్ణ, పడుపు గోపి అన్నారు. భీమవరం వెంకట్రామ థియేటర్ కన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్ర మంలో సరిపిడకల రామా రావు, నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, గ్రంధి సురేష్, ఉండపల్లి రమేష్ నాయుడు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, చెరుకువాడ రంగ సాయి, కుక్కల బాల, జనపాటి మధు సుధాన్ రావు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, బ్రహ్మాజ్యోసుల ప్రసాద్, వేలూరి బుజ్జి, పేరిచర్ల లక్ష్మణవర్మ, చెరుకుపల్లి సంతోష్, మధిర అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణ ఎంతో ముఖ్యం.. జిల్లా కలెక్టర్....

**అక్షరవిజేత,తణుకు:**





అనంతరం స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ సంయుక్తంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనదని, వారు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. వారి ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న గొప్ప గొప్ప వ్యక్తులు పారిశుద్ధ్య కార్మికులు అని కొనియాడారు. వైద్య పరీక్షలలో వచ్చిన ఫలితాలను బట్టి వైద్యం అందించడంతో పాటు మందులను అంద జేయడం జరుగుతుం దన్నారు. అనారోగ్యంగా ఉన్న వారికి నిరంతరాయంగా వైద్యుల సహాయం అందేలా సంబంధిత వైద్య శాఖ అధికారులు ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీసి వైద్య సహాయాన్ని అందజేయాలని ఆదేశించా రు.తణుకు శాసన సభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లా డుతూ ఈరోజు ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ద్వారా 150 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం జరుగు తుందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన దుస్తులను, షూ, గ్లౌజులు, నూనె, తదితర తదితర వస్తువులను అందజే యాలన్నారు.మెడికల్ క్యాంపు సందర్శన సందర్భంలో ఆర్డీవో బి.శివన్నారాయణ రెడ్డి, తహసిల్దార్ అశోక్ వర్మ, పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణ ఎంతో ముఖ్యం.. జిల్లా కలెక్టర్ అనంతరం స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ సంయుక్తంగా సందర్శించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం ఎంతో ముఖ్యమై నదని, వారు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. వారి ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న గొప్ప గొప్ప వ్యక్తులు పారిశుద్ధ్య కార్మికులు అని కొనియాడారు. వైద్య పరీక్షలలో వచ్చిన ఫలితాలను బట్టి వైద్యం అందించడంతో పాటు మందులను అంద జేయడం జరుగుతుం దన్నారు. అనారోగ్యంగా ఉన్న వారికి నిరంతరాయంగా వైద్యుల సహాయం అందేలా సంబంధిత వైద్య శాఖ అధికా రులు ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీసి వైద్య సహాయాన్ని అందజే యాలని ఆదేశించారు.తణుకు శాసన సభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఈరోజు ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ద్వారా 150 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం జరుగు తుందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన దుస్తులను, షూ, గ్లౌజులు, నూనె, తదితర తదితర వస్తువులను అందజేయాల న్నారు.మెడికల్ క్యాంపు సందర్శన సందర్భంలో ఆర్డీవో బి.శివన్నారాయణ రెడ్డి, తహసిల్దార్ అశోక్ వర్మ, వైద

### చంద్రబాబు ముందస్తు

# చర్యలతో ప్రాణనష్టం జరగలేదు

సిక్స్‌లో భాగంగా దీపావళి రోజు నుంచీ గ్యాస్ కనెక్షన్లు అందిస్తాం'అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అభివృద్ధి పరుగులు పెడుతోందని రామ్మోహన్ నాయుడు అన్నారు. అటు ప్రధాని మోదీ, ఇటు సీఎం చంద్రబాబు ఇద్దరూ కలిసి ఏపీని అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు. ఇప్పటికే రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు, పోలవరం మొదటి దశ పనుల కోసం రూ.12,567కోట్లు కేంద్రం ప్రకటించిందని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రానికి మూడు పారిశ్రామిక కారిడార్లు సహా ఇతర అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు మోదీ సర్కార్ అండగా ఉన్నట్లు రామ్మోహన్ నాయుడు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ..' శ్రీకాకుళం జిల్లా నుంచి నాకు కేంద్ర మంత్రిగా అవకాశం వచ్చింది. ఈ ఐదేళ్లపాటు జిల్లా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా. జిల్లాలో ఒక పోర్టు, ఎయిర్‌పోర్ట్ నిర్మిస్తా. టెక్కలి మూలపేటలో సంవత్సరంలో పోర్టు పనులు పూర్తి చేస్తాం. నాకు కేంద్ర మంత్రిగా అవకాశం వస్తే.. బాబాయి కింజరాపు అచ్చెన్నాయుడుకి ఏపీ మంత్రిగా అవకాశం వచ్చింది. ఇద్దరం కలిసి జిల్లాని అభివృద్ధి చేస్తాం. శ్రీకాకుళం జిల్లా ప్రజల అభిమానం వల్లే మేము ఈ స్థాయికి వచ్చాం. ప్రతీ నెలా తెల్లవారుజామునే మీ ఇంటికి వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. మాజీ సీఎం ఎన్టీఆర్ ఆనాడు మత్స్యకారులకు అనేక విధాలుగా సహాయం చేశారు. అదే విధంగా సీఎం చంద్రబాబు ముందుకు వచ్చారు. ప్రతీ ఒక్కరినీ ఆయన ఆదుకునేందుకు ముందుంటారు. త వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది. జగన్ హయాంలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా వేయలేదు. ముఖ్యంగా డీఎస్సీ అభ్యర్థులకు గత పాలకులు తీవ్రనష్టం చేకూర్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రోజే 16వేల పోస్టుల భర్తీ చేసేందుకు సీఎం చంద్రబాబు డిఎస్సీ నోటిఫికేషన్‌పై మొదటి సంతకం చేశారు. గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు మూసి వేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చాక 100రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 178 అన్న క్యాంటీన్లు ప్రారంభించింది. హుద్‌హుద్ తుపాన్ బాధితులకూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇళ్లు నిర్మించామని అన్నారు.

# 28న కాలినడకన తిరుమలకు జగన్

**అక్షర విజేత, అమరావతి,**

వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఈనెల 28న తిరుమలకు కాలినడకన వెళ్లనున్నారు. లడ్డూ వ్యవహారంలో చంద్రబాబు చేసిన ఆరోపణలతో తిరుమల ఆలయ పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను మంటగలిపారని పేర్కొంటూ వైసీపీ ఆలయాల్లో పూజలకు పిలుపునిచ్చింది. ఈనెల 28న రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో పూజలు చేపట్టాలని వైఎస్ జగన్ ట్విట్టర్ వేదిక ద్వారా పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఆయన తిరుమల వేంకటేశ్వరస్వామి వద్దకు మెట్ల మార్గాన వెళ్లనున్నారు. తిరుమల లడ్డూ పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైసీపీ పూజలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం ఎక్స్ వేదిక ద్వారా వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్ధాలాడుతున్నాని దుయ్యబట్టారు. జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం దారవరం గ్రామంలో బుధవారం ఇదే మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ప్రజలకు సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందజేశారని పేర్కొన్నారు అనంతరం గ్రామంలో. ఇంటి ఇంటికి పర్యటిస్తూ ప్రజలకుఇది మంచి ప్రభుత్వం -100 రోజుల ఎన్.డీ.ఏ పాలన -100 అభివృద్ధి సంక్షేమాలు కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### పాఠశాల స్థాయిలో

# చెకుముకి సైన్ సంబరాలు

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**



డి.హిరేహాల్ మండలంలోని చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పాఠశాల స్థాయి పోటీల్లో భాగంగా బుధవారం నాడు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమక్షంలో సైన్సు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చెకుముకి పరీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్, సిద్దాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు. శంకర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా జిల్లా జన విజ్ఞాన వేదిక వారు విద్యార్థులకు సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందింప చేయడానికి, పిల్లల్లో సృజనాత్మక విలువలు, నైపుణ్యాలు పెంపొందించడానికి, పోటీ పరీక్షల ద్వారా విద్యార్థులు వారి ప్రతిభను నిరూపించుకోవడానికి ఈ చెకుముకి పరీక్ష ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని, భహులైచ్చిక ప్రశ్నల ద్వారా విద్యార్థుల్లో అవగాహన సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారని వారు తెలిపారు పాఠశాల స్థాయి చెకుముకి పరీక్ష లో ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులను అక్టోబర్ 1వ తేదీన జరిగే మండల స్థాయి చెకుముకి పరీక్షకు పంపడం జరుగుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్, సిద్దాపురం నుండి స్వాతి ,హేమావతి ,తిప్పెరుద్ర నాయక్, మండల స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. జడ్పీహెచ్ఎస్ డి.హిరే హాల్ ఉన్నత పాఠశాల తరగతికి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామాంజనమ్మ. తెలిపారు. అలాగే జడ్.పి.హెచ్.ఎస్ పులకుర్తి పాఠశాల నుండి ప్రీతి ,తనుశ్రీ ,అజయ్, ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియమ్మ. తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడినహల్లి పాఠశాల నుండి కళ్యాణి, శంకర్ ,కేశవమూర్తి, ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ తెలిపారు. కేజీబీవీ పాఠశాల నుండి అంబిక,సాక్షి ప్రియ, అమూల్య, మండల స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ శిల్పా తెలిపారు .మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నుండి గంగ శ్రీ, అంకిత ,బంధన, ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ శజిత తెలిపారు. వచ్చే అక్టోబర్ 1వ తేదీన వీరందరికీ మండల స్థాయి చెకుముకి పరీక్ష నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని పాఠశాలలోని సైన్సు ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు నిర్వహించారనీ జన విజ్ఞాన వేదిక తాలుక నాయకులు జగదీష్ ,జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ పర్యవేక్షణ లో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష. ప్రధాన కార్యదర్శులు ఆర్ మోహన్ బాబు జీ .రామాంజనేయులు పర్యవేక్షణలో భాగంగా నిర్వహించారని తెలిపారు

# తెలుగుదేశం నేతకు శుభాకాంక్షలు తెలిపిన దేవరపల్లి మండల దేశం నాయకులు

**అక్షర విజేత, దేవరపల్లి**




తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ నల్లజర్ల మండలం ప్రకాష్ రావు పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు యద్దనపూడి బ్రహ్మ రాజు జన్మదిన వేడుకలు తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. దేవరపల్లి మండలం తెలుగుదేశం నాయకులు, గన్నిమని హరికృష్ణ, యాగంటి వెంకటేశ్వరరావు, ఉప్పులూరు రాంబాబు, ఎలమాటి అక్కిరాజు, కూచిపూడి చక్రవర్తి, బిక్కిన నాగరాజు తదితర దేవరపల్లి మండల నాయకులు యద్దనపూడి బ్రహ్మ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోషన్ మా 2024- పౌష్టికాహార మాసోత్సవాలు

### జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**



ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన భారతదేశాన్ని మరియు ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ ని నిర్మించడంలో భాగంగా స్థానిక రెవెన్యూ భవన్ నందు. ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం నేపథ్యంతో ఏర్పాటు చేసిన పోషన్ 2024- పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. చైర్ పర్సన్. మాట్లాడుతూ నేషనల్ న్యూట్రిషన్ నెల గా భావించే సెప్టెంబర్ నెలలో 7వ దశలో పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమం ఆరు అంశాలపై దృష్టి సాధించి పోషకాహార అవగాహనను ప్రోత్సహించడానికి నెల రోజుల పాటు కేవలం ఒక ప్రచారం లాగా కాకుండా ఒక ఉద్యమంలా నిర్వహించడం చాలా సంతోషకరమని తెలియజేశారు ప్రతి బిడ్డ, తల్లి మరియు కుటుంబానికి పౌష్టికాహారం మరియు ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఉండేలా, పోషకాహార లోపం లేని భవిష్యత్తు వైపు అడుగులు వేయడానికి ప్రతి ఒక్కరు చేయి చేయి కలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యంపి, నగర పాలక సంస్థ డిప్యూటి మేయరు, జిల్లా అసిస్టెంట్ కలెక్టరు, జిల్లా డి.యం అండ్ హెచ్.ఓ, జిల్లా మహిళాభివృద్ధి మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులు మహిళలు పాల్గొన్నారు.

# జన సైనికుడు కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుంది

# నియోజకవర్గ ఇన్చార్జ దొడ్డిగర్ల సువర్ణ రాజు

## 20000 నగదు 4 రైస్ బ్యాగ్ అందజేత



**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో స్వర్గస్తులయినా జనసేన సేన కార్యకర్త లింగాల శ్రీనివాస్ కుటుంబానికి దేవరపల్లి జనసేన పార్టీ తరుపున సేకరించిన 20,000 రూపాయలు మరియు నాలుగు బియ్యం బ్యాగులను. లింగాల శ్రీను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి డి సువర్ణరాజు మాట్లాడుతూ జనసేన సైనికుడు మృతి చెందడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ సువర్ణ రాజు , గ్రామ అధ్యక్షులు కంబాల సత్తిబాబు , మండల ఉపాధ్యక్షులు చప్పటి శివ నాగప్రసాద్,, గ్రామ నాయకులు కొండపల్లి రమేష్ , దాసరి శేషరావు , మాధవరపు వెంకటేశ్వర రావు , సూరిశెట్టి బాలు , జాజిమొగ్గల శ్రీనివాస్ (జెకె), అడబాల మణికంఠ, మామిడిపల్లి సంపత్, మల్ల బత్తుల శివ,ఆకుల నాని, గంటా సురేష్, దుగ్గిన లీల కృష్ణ గంగాధర్ నాయుడు,సుందర్ సింగ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమేఎన్డీఏ కూటమి లక్ష్యం

# కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం వేములూరు గ్రామంలో బుధవారం ఇది మంచి ప్రభుత్వం -100 రోజుల ఎన్.డీ.ఏ పాలన -100 అభివృద్ధి సంక్షేమాలు కార్యక్రమం వేమూలూరు గ్రామంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం అభివృద్ధి, సంక్షేమం అని. అన్నారు. అనంతరం రాష్ట్రంలో వందరోజుల పరిపాలనపై ఎన్డీఏ కూటమి చేపట్టిన. అభివృద్ధి సంక్షేమాలు. ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించారు కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు.

# లడ్డు ప్రసాదం అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

# ఎస్సైకు వినతిపత్రం అందజేత





**అక్షర విజేత, దేవరపల్లి**

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మహా ప్రసాదం లడ్డూని అపవిత్రం చేసిన సంఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం. నల్లజర్ల మండలం. నల్లజర్ల కూడలి లో విశ్వహిందూ పరిషత్‌బీ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు ముందుగా మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు.అనంతరం స్థానిక పోలిస్టేషన్ వరకూ ర్యాలీ నిర్వహించి ఎస్ఐ కు వినతిపత్రం అంధచేసారుఈ సందర్భంగా హిందూ సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాలు ఎంతో భక్తిశ్రద్ధలతో తిరుమలకు వచ్చిన భక్తులకు కల్తీ ప్రసాదం అందించి రాష్ట్రంలో నామరూపాలు లేకుండా పోయినా కానీ ఇప్పటికీ ఇంకా ప్రగల్బాలు పలుకుతున్నారని ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలని అన్నారుహిందువుల మనో భావాలు దెబ్బతినేలా వ్యాఖ్యానిస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ముసుళ్ళకుంట సర్పంచ్ మాధవరావు, నందమూరి రామకృష్ణ, బొట్ట రాము, చెల్లు పెద్ద రామన్న, మాయలేడి తాతారావు, ఉన్నమట్ల సత్య తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆశ్రమంలో టిడిపి నేత జన్మదిన వేడుకలు

# ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం గొల్లగూడెం గ్రామం వద్దగల. లగడపాటి రామలక్ష్మమ్మ రామానాయుడు దివ్యాంగుల వృద్ధ ఆశ్రమం లో తెలుగుదేశం పార్టీ నల్లజర్ల మండల సీనియర్ నాయకులు యద్దనపూడి బ్రహ్మరాజు జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకుని, వృద్ధాశ్రమం, దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దుద్దుకూరు తెలుగుదేశం నాయకులు ముళ్ళపూడి దొరాజీ చౌదరి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్ సంబరాలు

### జన విజ్ఞాన వేదిక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో

**అక్షర విజేత డి హిరేహాల్**

డి హిరేహాళ్ మండల పరిధిలోని హైస్కూల్ నందు చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పాఠశాల స్థాయి పోటీల్లో భాగంగా బుధవారం ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారి సమక్షంలో సైన్సు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చెకుముకి పరీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ సిద్ధాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు. గౌరీ శంకర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా జిల్లా జన విజ్ఞాన వేదిక వారు విద్యార్థులకు సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందింప చేయడానికి, పిల్లల్లో సృజనాత్మక విలువలు నైపుణ్యాలు పెంపొందించడానికి పోటీ పరీక్షల ద్వారా విద్యార్థులు వారి ప్రతిభను నిరూపించుకోవడానికి ఈ చెకుముకి పరీక్ష ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని.భహులైచ్చిక ప్రశ్నల ద్వారా విద్యార్థుల్లో అవగాహన సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారని వారు సందర్భంగా తెలిపారు. పాఠశాల స్థాయి చెకుముకి పరీక్ష లో ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులను అక్టోబర్ 1వ తేదీన జరిగే మండల స్థాయి చెకుముకి పరీక్షకు పంపడం జరుగుతుందని.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్, సిద్దాపురం నుండి స్వాతి హేమావతి తిప్పేరుద్ర నాయక్ మండల స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. జడ్పీహెచ్ఎస్ డి.హిరే హాల్ ఉన్నత పాఠశాల నుండి తరగతికి ఒక్కరు చొప్పున ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి రామాంజనమ్మ తెలిపారు. అలాగే జడ్.పి.హెచ్.ఎస్ పులకుర్తి పాఠశాల నుండి ప్రీతి తనుశ్రీ అజయ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియమ్మ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడినహల్లి పాఠశాల నుండి కళ్యాణి శంకర్ కేశవమూర్తి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ తెలిపారు.మరియు కేజీబీవీ పాఠశాల నుండి అంబిక సాక్షి ప్రియ అమూల్య మండల స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ శిల్పా తెలిపారు.మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నుండి గంగ శ్రీ, అంకిత బంధన ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ శజిత తెలిపారు. వచ్చే నెల 1వ తేదీన వీరందరికీ మండల స్థాయి చెకుముకి పరీక్ష నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని పాఠశాలలోని సైన్సు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నిర్వహించారనీ జన విజ్ఞాన వేదిక తాలుక నాయకులు జగదీష్ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ పర్యవేక్షణ లో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ మోహన్ బాబు జీ .రామాంజనేయులు గారి పర్యవేక్షణలో భాగంగా నిర్వహించారని వారు ఈ సందర్భంగా తెలిపారు.



# మాజీ జడ్పీ చైర్మన్ కు పరామర్శ

### కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



**అక్షర విజేత, దేవరపల్లి**

. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు తండ్రి వెంకట రత్నం ఇటీవల స్వర్గస్తులయ్యారు. బుధవారం నల్లజర్ల గ్రామంలో మాజీ జెడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు స్వగృహం నందు వారి.ని పరామర్శించి. ఆయన తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు టుమెన్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు.

# నామినేటెడ్ పదవులలో సామాన్య కార్యకర్తలకు పెద్ద పీఠ :ఎంపీ కలిశెట్టి

**అక్షర విజేత:విజయనగరం**

జిల్లా ప్రతినిధి:ప్రభుత్వం ప్రపకటించిన 20 కార్పొరేషన్ పదవుల జాబితాలో సామాన్య కార్యకర్తలకు,పార్టీకి విశేషమైన సేవలంధించిన 99మందికి కూటమి పార్టీలు చోటు కల్పించాయని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు హర్షం వ్యక్తం చేశారు.ఈ జాబితాతో కూటమి శ్రేణులకు నూతన ఉత్సాహం, భరోసా లభించిందన్నారు. మార్క్ ఫెడ్ ఛైర్మన్ గా నూతనంగా నియమితులైన నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి కొ్రరోతు బంగార్రాజుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నెల్లిమర్ల మండల కేంద్రంలో జరిగిన ఈ సమావేశంలో ఎం.పి.కలిశెట్టి మట్లాడుతూ ప్రకటించిన 99మందిలో అధికంగా యువతకు అవకాశం కల్పించటం శు భ పరిణామమని కూటమి ప్రభుత్వం యువతకు ఇస్తున్న ప్రాధాన్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,విద్యా మరియు ఐటీ మంత్రివర్యులు నారా లోకేష్ ఈ జాబితా తెలియజేసారని ఆయన వివరించారు. తెలుగుదేశం పార్టీకి క్షేత్ర స్థాయిలో కష్టపడి పని చేసిన క్లస్టర్, యూనిట్ ఇంచార్జలకు ఈ జాబితాలో అవకాశం కల్పించటం ముఖ్యమంత్రికే సాధ్యమన్నారు. సామాజిక న్యాయంతో పాటుగా కష్టపడి పనిచేసిన వారికి అవకాశం కల్పించటం శుభ పరిణామని,నామినేటెడ్ పదవుల్లో ఉత్తరాంధ్ర కు సుమిచిత స్థానం కల్పించినందుకు ఎన్డీఏ కూటమి పెద్దలకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

**జనసైనికులకు అండగా ఉంటాం: :జనసేన నేత గురాన అయ్యలు**

అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి:జ్రనసైనికులు, వీరమహిళలు, నాయకులకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. దుప్పాడ గ్రామంలో ...వర్షానికి ఇల్లు కూలిపోయిన బాధితుడికి నిత్యావసర వస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గారి రమణ, పాలూరి బాబురావు, రీసు అప్పారావు, ఇజ్జాడ సాయికిరణ్, ఎజ్జిపరపు పవన్, దవళ అజిత్,కాటం అశ్విని, పితాల లక్ష్మీ, పి. రవీంద్ర, సిరిపురపు దేవుడు, ప్రసాద్ ,ఎంటి రాజేష్,ఎమ్ . పవన్ కుమార్



, వజ్రపు నవీన్ కుమార్ ,అడబాల వేంకటేష్ , యడ్ల బాష, వెంకట్రావు, అయ్యప్ప,నాని,శ్రీనివాస్ , సురేష్ , సాయి,పి.అభిలాష్, పృధ్వీ భార్గవ్,హిమంత్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# న్యూయార్కులో వివిధ సంస్థల ప్రతినిధులతో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ భేటీ

**అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి:**

ఎపి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అమెరికాలోని న్యూ యార్కులో పలుదేశాలకు చెందిన వాణిజ్య, ఎన్జీవో సంస్థలకు (యుకె, ఆస్ట్రేలియా, అమెజాన్ ఫారెస్ట్ మొదలైనవి) చెందిన ప్రతినిధులతో సమావేశమయ్యారు. జనరల్ అట్లాంటిక్ ఫౌండేషన్ ప్రతినిధి కారా బార్నెట్ , ములగో ఫౌండేషన్స్ సి.ఇ.ఓ. కెవిన్ స్టర్, మరియు బియాండ్ నెట్ జీరో ఛైర్మెన్ లార్డ్ జాన్ బ్రౌన్ తదితరులతో చర్చలు జరిపారు. వివిధ వాణిజ్య, పెట్టుబడి అవకాశాల గురించి వారి మధ్య చర్చ సాగింది. రైతుల సంక్షేమం మరియు వాతావరణ మార్పుల నియంత్రణ కార్యకలాపాల కోసం ఆంధ్ర ప్రదేశ్ లో చేపట్టాల్సిన కార్యాచరణ గురించి వారు ప్రధానంగా చర్చించారు. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్గధామం అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రకాల సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి మెరుగైన ఫలితాలు సాధించే దిశగా సాగుతుందని, ఈ దశలో



రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా మెరుగైన ఆదాయాన్ని, అభివృద్ధిని సాధించవచ్చని ఆయా సంస్థల ప్రతినిధులకు మంత్రి తెలియజేశారు. మంత్రి విజ్ఞప్తిపై వివిధ సంస్థల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.

# సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలంటూ “థాలీ బజావో” అంటూ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా...అబద్దాలతోనే కూటమి ప్రభుత్వ పాలన .. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరికుమార్ రాజు...

**అక్షరవిజేత,భీమవరం :**

సూపర్ సిక్స్ హామీలను వెంట నే అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా “థాలీ బజావో” కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసన తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాతపాటి హరికుమార్ రాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్య క్షురాలు వైఎస్ షర్మిల పిలుపు మేరకు భీమవరం జిల్లా కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు “థాలీ బజావో” అంటూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. హరికుమార్ రాజు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం 6 హామీల్లో ఒక్క హామీ కూడా పూర్తి చేయలేదని, హామీలను మార్చిపోవడానికే ఇది మంచి ప్రభుత్వమని, ప్రజలను పక్క దోవ పట్టిస్తున్నారని విమర్శిం చారు. నిద్ర పోతున్న కూటమి ప్రభుత్వాన్ని మేలు కొల్పడానికే థాలీ బజావో చేపట్టామని, ఉచిత బస్సు, మహిళలకు నెలకు రూ 1500, ఉచిత గ్యాస్ ఇటువంటి పథకాలన్నీ ఏమి అయ్యాయని ప్రశ్నించా రు.ఒక్క పెన్షన్లు తప్ప ఇంకా ఏమి పథకాలు అమలు చేయ డం లేదని, ఈ ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం పోయిందని, సూపర్ సిక్స్ పథకాలు కోసం నిరంతరం ఉద్యమిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారినీడి బాబ్జి, మరియు భీమవరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం సీతా రామ్ మాట్లాడుతూ ప్రజలు కూటమికి అవకాశం ఇస్తే హామీలను అమలు చేయ కుండా అబద్దాలతోనే ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన మాటలను గుర్తు చేస్తు న్నామని, నిద్రలో ఉన్నవారిని మేలు కోల్పోతు న్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్య క్షులు .సోము నాగ కేశవబాబు, యూత్ కాంగ్రెస్ భీమవరం అధ్యక్షులు బోణం రవికుమార్, ఉండి నియోజకవర్గం మాజీ ఎంపీపీ గోపాలకృష్ణంరాజు, ఉండీ నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ బోరడ. గౌరీ నాయుడు, హనుమంత్, సాగర్, సోడదాసి గంగయ్య, జి.సుబ్రహ్మాణ్యం, కాకర రాజ్ కుమార్, యాడ్ల శివాజీ, అర్జున్ రావు, మోకా శ్రీనివాస్, ఎ.వి. రామరాజు, దుండి రవివర్మ, తేజ, రత్నమణి, సోడదాసి. సెల్వియ తదితరులు పాల్గొన్నారు.







# ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు: జిల్లా జడ్జి, శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు జి దుర్గయ్య




**అక్షర విజేత:విజయనగరం**

జిల్లా ప్రతినిధి:మహిళలు ఎస్సీ ఎస్టీలు, వరద భూకంప బాధితులు వికలాంగులు మరియు సంవత్సర ఆదాయం మూడు లక్షల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ ఉచిత న్యాయ సహాయమునకు అర్హులు మాజీ జిల్లా జడ్జి,శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు జి దుర్గయ్య తెలిపారు. బుధవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఆయన హాజరైయ్యారు. బాల కార్మిక నిరోధ చట్టం గురించి మరియు మధ్యవర్తిత్వం, ఆర్బిట్రేషన్,శాశ్వత లోకదాల నిర్వహిస్తున్న విధులు గూర్చి తెలియజేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె విజయ కళ్యాణి మాట్లాడుతూ.. ఉచిత న్యాయ సహాయం,లోక్ అదాలత్ మరియు విద్యా హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. . ఆరు సంవత్సరముల నుంచి 14 సంవత్సరముల వరకు ఉన్న బాలబాలికులకు ఉచిత నిర్బంధ విద్య అమలు చేయాలని విద్య హక్కు చట్టం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

# బొత్స సోదరుడు లక్ష్మణ్ వైకాపా నుంచి జనసేనకు జంప్



**అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి:**

జిల్లాలో వైసిపికి మరో బిగ్ షాక్ తగలనుంది. మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ స్వయాన సోదరుడు బొత్సలక్ష్మణరావు జనసేనలో చేరనున్నారు. వచ్చేనెల3వ తేదీన పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన కండువ కప్పుకుంటారు. ఈమేరకు నెలిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవిఇతో ఆయన భేటీ అయ్యారు. లక్ష్మణరావుతో పాటు నెల్లిమర్ల నియోజకవర్గంలో పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు జనసేనలోకి రానున్నారు. లక్ష్మణరావు బ్ధఉవు...జెడ్పీ ఛైర్‌పర్సన్ మజ్జిశ్రీనివాసరావు (చిన్నశ్రీను) వైకాపా జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కొద్దిరోజులకే ఈ పరిణామాలు చోటు చేసుకోవడంతో దాదాపుగా వైకాపా స్థానాలు చాలా ఖాళీ అవుతున్నాయి.

# వ్యక్తిత్వ వికాసమే...మన భవితకు మూలం: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

**అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి:**

విద్యార్థులు డ్రగ్స్‌గంజాయికి బానిసలయ్యి జీవితాలు పాడు చేసుకోవద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హితవు పలికారు. చట్టంలో అన్ని శిక్షలలో కంటే డ్రగ్స్ కేసుకే ఇరవైసంవత్సరాల శిక్ష పడుతుందని, ఒక్కసారి డ్రగ్స్‌కి అలవాటు పడి కేసుల్లో చిక్కుకుంటే జీవితంలో ఏ ఉద్యోగానికి అర్హత ఉండదని సూచించారు. రోటరీ క్లబ్ విజయనగరం ఆద్వర్యంలో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్‌చే విద్యార్థిని విద్యార్థులకి వ్యక్తిత్వ వికాస తరగతలు నిర్వహించే మెగా ఇంపాక్ట్ మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. రోటరీ అంతర్జాతీయ జిల్లా గవర్నర్ డాక్టర్ మళ్ల వెంకటేశ్వర రావు ప్రసంగిస్తూ మన మాట మనకి,సమాజానికి,దేశానికి ఉపయోగపడాలి అని అన్నారు. ఇంపాక్ట్ స్పీకర్స్ గంపా నాగేశ్వర రావు శ్రీనివాస్ సోనూ తదితరులు ప్రసంగాలు విద్యార్థిని విద్యార్థిలని ఆకట్టుకున్నాయి సుదీర్ సంద్ర మాట్లాడుతూ సమాజంలో యువత పదిమందికి ఒక విజేతగా కనపడాలి, అని విలన్‌గా ఉండకూడదని అన్నారు. మీ పేరు ముందు ఇంటిపేరు తల్లి తండ్రులు ఇస్తే పేరు వెనక డిగ్రీలు మనం కష్టపడి సంపాదించుకోవాలని అన్నారు.జగన్ గురూజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వస్త్రాలంకరణ లో జాగ్రత్త గా ఉండాలి అని హితవు పలికారు మన నడవడిక సమాజంలో మనకి గుర్తింపు నిస్తుందని తెలిపారు,గంపా నాగేశ్వర రావు మాట్లాడుతూ మనకోసం మనం కష్టపడితే పదిమందికి మనమే ఉద్యోగాలు కల్పిస్తామని మనం వేరేవారి కోసం కష్టపడితే ఒక ఉద్యోగిగా మాత్రమే మిగిలిపోతామని అన్నారు. అనంతరం క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వినోద్ కుమార్ నాగ ప్రకాష్‌లు వక్తలని సత్కరించారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం: మంత్రి సంధ్యారాణి



**అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి:**
ప్రకృతి వ్యవసాయ పద్దతిలో పంటపొలాలపై రసాయనాలు పిచికారీ చేసే డ్రోన్‌ను ఆమె ప్రారంభించారు.సాలూరు నియోజకవర్గం మెంటాడ మండలం జక్కువ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం" ప్రజా వేదిక కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరుపతి లడ్డును అపవిత్రం చేసిన దోషులను శిక్షించాలని కోరారు.ప్రపంచమంతా కలియుగ వైకుంఠంగా భావించే తిరుమల తిరుపతిని గత జగన్ ప్రభుత్వం అపవిత్రం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో దోచుకో - పంచుకో - దాచుకో పాలన మాత్రమే సాగిందని, 4 సార్లు ముఖ్యమంత్రిగా 9 సార్లు డీఎస్సీ ద్వారా దాదాపు 2లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుదే అన్నారు. అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే "ఇది మంచి ప్రభుత్వం" అని ప్రజల చేత అనిపించుకున్న కూటమి ప్రభుత్వం అని తెలిపారు. 100 రోజులు పరిపాలనలో 1000 శాతం మైలురాయి బాబు పాలన విజయవంతంగా ముందుకు సాగిందని,సంక్షోభంలోనూ సంక్షేమం అందించడం అది ఒక చంద్రబాబు నాయుడుకేసాధ్యమని సాలూరు నియోజకవర్గం మెంటాడ మండలం జాక్కువ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం" ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సంధ్యారాణి మేళతాళాలు, నృత్యాలు, నుదితిన తిలకం దిద్ది, పూలవర్షంలో స్వాగతం పలికిన గ్రామస్తులు. అనంతరం ఇంటింటికి వెళ్లి వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొన్న మంత్రి గారు. అనంతరం ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించి వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ "ఇది మంచి ప్రభుత్వం మంచి మనసున్న ప్రభుత్వం"అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, అనేక సంస్కరణలు చేపట్టి ఇది మంచి మనసున్న ప్రభుత్వం అని ప్రజల చేత మెప్పు పొందిందని మంత్రి సంధ్యారాణి అన్నారు. ఎన్నికల ముందునిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రన్న,16,437ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ విడుదల చేసారు,అవ్వాతాతలకు పింఛన్ రూ.4000, దివ్యాంగులకు రూ.6000 ఇస్తున్నారు. లక్షల మందికి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్. నిరుద్యోగ యువత భవిష్యత్తుపై వెలుగు సంతకం మెగా డీఎస్సీ. ఉచిత ఇసుక విధానం, ల్యాండ్ ట్కెటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పించారని మంత్రి సంధ్యారాణి గారు తెలియజేశారు.మెంటాడ మండలంలోని గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి 6 కోట్ల నిధులు సీఎం చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని 3 నెలల్లోనే రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని తెలియచేసారు. గడచిన ఐదేళ్ళ నుండి తిరుమల వెళ్ళిన భక్తులంతా అక్కడ జరుగుతున్న వ్యవహారాలపై అసంతృప్తిని వ్యక్తం చేయడం, పవిత్రత విషయంలో అపచారం జరుగుతుందంటూ ఆందోళన వ్యక్తం చేయడం చూసాం కానీ పరమ పవిత్రంగా భావించే తిరుమల ప్రసాదం లడ్డూ విషయంలో కూడా జగన్ ప్రభుత్వం 532 కోట్ల రూపాయిలు కైంకర్యం చేయడం తాజాగా వెలుగులోకి రావడం విస్మయం గొలుపుతుంది అని మంత్రి తెలిపారు.

# టిడిపి కార్యకర్తకు ఆర్థిక సహాయం...



**అక్షరవిజేత,భీమవరం:**
భీమవరం పట్టణం 10 వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న యర్రం శెట్టి దుర్గభవానికీ టిడిపి నాయకులు 25 వేల రూపా యల ఆర్థిక సహాయాన్ని టిడిపి రాష్ట్ర పాలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి చేతుల మీదుగా ఆమె తల్లికి అందించారు.భీమవరం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్న దుర్గాభవానికి చికిత్స నిమిత్తం భీమవరం పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు బొత్స వెంకటరమణ టిడిపి కృష్ణబలిజ సాధికార సమితి రాష్ట్ర సభ్యుడు ఘంటా త్రిమూర్తుల సౌజన్యంతో 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు.భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు మాట్లాడుతూ దుర్గభవానికి మెరుగైన చికిత్సను అందించ డానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందించేలా కృషి చేస్తామ న్నారు. ఈకార్యక్ర మంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ జిల్లా కార్యని ర్వహక కార్యదర్శి మైలాబ త్తుల ఐజాక్ బాబు భీమవరం పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరి సుబ్బారావు కార్యదర్శి నేదునూరి గంగాధర్ తిలక్ టిడిపి నాయకులు చెల్లబో యిన గోవింద్ మల్లు వలస రాము పడమట సోమేశ్వ రరావు పాల వెంకట రామకృష్ణ యలమం చిలి శ్రీనివాస్ స్థానిక వార్డ్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# దేశంలోనె నెంబర్ వన్ రాష్ట్రం గా ఏ.పిని తీర్చి దిద్దుతాం:: మంత్రి లోకేష్

**అక్షర విజేత విశాఖ బ్యూరో:**
దేశం లొనె ఏపి ని నెంబర్ వన్ రాష్ట్రం గా దిద్దుతామని, దీనికి సంబంధించి రూట్ మ్యాప్ తయారు చేస్తున్నట్లు గా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు, కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్ హొటల్ లో నిర్వహించిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ కు మంత్రి లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా రాష్ట్రము ముందుకు అడుగులు వేస్తుందని, దేశంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక నగరంగా విశాఖ ను తీర్చిదిద్దుతామని, విశాఖలో డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్, అంతర్జాతీయ స్థాయి డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లుగా, అలాగే 20 లక్షలు ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని కోరారు, అలాగే రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలు, ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి ప్రసంగించారు, అలాగే రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు అయిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి గత ప్రభుత్వం చర్యల కారణంగా ఐదేళ్లుగా స్పీట్ బ్రేకర్లు ఏర్పడ్డాయని, అన్ని విధాలుగా నిర్లక్ష్యానికి గురైన రాష్ట్రాన్ని ఖాళీలో పెట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు, చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగవంతంగా ముందుకు సాగుతుందని, రాష్ట్రం అభివృద్ధి వికేంద్రీకరణ పై ప్రధానంగా దృష్టి సారిస్తున్నామని, దీనిలో భాగంగా ప్రతి జిల్లాలో ఒక రంగంపై దృష్టి సారించి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నామన్నారు, అనంతపురం జిల్లాలో ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్, చిత్తూరు, కడప జిల్లాలో ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్, ప్రకాశం జిల్లాలో బయో ఫ్యూయల్, కృష్ణ గుంటూరు జిల్లాల్లో క్యాపిటల్ రీజియన్, గోదావరి జిల్లాలో ఆత్మ ఉత్పత్తుల పరిశ్రమలను అభివృద్ధి చేస్తామన్నారు, రోడ్లు మౌలిక సదుపాయాలు గత ఐదు ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురయ్యాయని, గోదావరి జిల్లాలో గ్రీన్ ఎనర్జీ రంగాన్ని అభివృద్ధి చేస్తామని, ఏ దేశంలోనే అతిపెద్ద పెట్రో కెమికల్ కారిడార్ ఇక్కడకు రాబోతుందని తెలిపారు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమయ్యాక విశాఖపట్నం తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలు విప్లవాత్మకమైన అభివృద్ధి సాధిస్తాయని అన్నారు, ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ శ్రీ భరత్, ఆర్ అండ్ బి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల మంత్రి జనార్దన్ రెడ్డి, సిఐఐ ఏపీ శాఖ చైర్మన్ వి మురళీకృష్ణ, జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ బిజినెస్ చైర్మన్ జిపిఎస్ రాజు, సిఐఐ విశాఖ జోన్ చైర్మన్ గ్రంధి రాజేష్, ప్రతినిధులు ఈ శంకర్రావు, వి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సేవా కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి....

**అక్షరవిజేత,భీమవరం :**
సమ సమాజ ప్రగతి కోసం పర్యావరణ పరిరక్షణ కోసం చెట్ల నాటకం, ప్లాస్టిక్ నివారణ అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళి కృష్ణంరాజు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సూచించారు. ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చెట్లు నాటడం ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిం చటం వంటి కార్యక్ర మాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య, సహాయ కోఆర్డినేటర్ కే ఎన్ వి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఇటీవల కాలంలో మట్టి వినాయకుడిని తయారు చేయాలని సూచించడమే కాకుండా చక్కగా తయారు చేసి పర్యావరణం విషయంలో చక్కని చైతన్య వంతమైన కార్యక్రమం నిర్వహించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ బెస్ట్ వాలంటీర్లకు కళాశాల డైరెక్టర్ డాక్టర్ జగపతి రాజు.






# ముద్దాయికి ఒక్క సంవత్సరం జైలు శిక్ష, పదివేల రూపాయలు జరిమానా....... ఎస్సై రామకృష్ణ.

**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా కోటనందూరు మండలం. పోలీసు వారు చెప్పిన వివరాల ప్రకారము కోటనందూరు పి ఎస్ 2020 సంవత్సరంలో గుడివాడ మంగ ఇందుగపల్లి గ్రామములో కోటనందూరు మండలం అనే సామి ఫిర్యాదులో ఫిర్యాది ఇంటి స్థలం విషయంలో తన మరిది అయినా గుడివాడ వెంకటేశ్వరరావు ఇలియాస్ నానాజీ ఇందుగపల్లి గ్రామము అనే అను అసామి ఫిర్యాదు స్థలము తనదని ఫిర్యాదీని కొట్టి గాయపరిచినట్లు ఫిర్యాదు మేరకు అప్పటి కోటనందూరు ఎస్సై ఎం అశోక్ కేసు నమోదు చేయగా సదర్ కేసును విచారణ అనంతరము కోర్టులో సదరు ముద్దాయి పై చార్జీ షీటు ఫైలు చేయగా సోదర కేసులో ఈరోజు(25బి09బి2024) బుధవారం తుని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో సదరు ముద్దాయి గుడివాడ వెంకటేశ్వరరావు ఏలియాస్ నానాజీ ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు వేల రూపాయలు జరిమానా విధించినట్లు పోలీసు వారు చేశారు.

## బీహెచ్ కోట, జగన్నాధపురం గ్రామాలలో

### పొలము పిలుస్తుంది కార్యక్రమం..... వ్యవసాయ అధికారి చంద్రశేఖర్.

**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా కోటనందూరు మండలం లో బిహెచ్ కోట మరియు జగన్నాధపురం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో బుధవారం జరిగినది. చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు ఖర్చు తగ్గించి ఆదాయం పెంచుకోవాలని, అలాగే ప్రకృతి వ్యవసాయం చేసి ఎరువులు పురుగు మందులు వాడకం లేకుండా సేంద్రీయ పద్ధతులను అవలంబించాలని చంద్రశేఖర్ తెలియజేశారు. అలాగే వ్యవసాయ శాఖ ల రైతులకు కావలసిన పనిముట్లు స్పేయ ర్లు, తార్పిన్లు ఇంజన్స్, తెల్ల పైపులు, నల్ల పైపులు రాయితీపై తీసుకొనుటకు రైతు సేవ కేంద్రం నందు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. రైతులకు గత సంవత్సరం లు కాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు నచ్చిన రైస్ మిల్లులకు వేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టారు. అలాగే ధాన్యం క్వింటాకి సాధారణ రకం 2300 రూపాయలు రైతులకు వివరించారు. అలాగే గ్రామసభ అనంతరం పొలలను పరిశీలించడం జరిగినది. పట్టు పరిశ్రమల శాఖ ముసలయ్య రైతులకు 40ఐ20 అడుగులు షెడ్ నిర్మించుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వము మూడు లక్షల రూపాయలు మరియు కేంద్ర ప్రభుత్వము మూడు లక్షల రూపాయలు మొత్తం ఆరు లక్షల రూపాయలు పూర్తిగా రాయితీలు, రెండు ఎకరాలు పంట వేసుకోవచ్చని ముసలయ్య రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈఓ శివకుమారి, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు అశ్వినీ, కృష్ణ జి, రైతులు భాస్కర్ రావు మేడపురెడ్డి జోగు బాబు, పెదకంశెట్టి బుజ్జిబాబు, ఆళ్ల చంటి, ఎర్ర సత్యనారాయణ, మాతిరెడ్డి బాబులు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

## ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజిబాబు...

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన...

**అక్షరవిజేత,భీమవరం:**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారధ్యంలో కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టిందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలం మత్స్య పురి గ్రామంలో కూటమి ప్రభు త్వం వంద రోజుల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్ర మాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ త్వరలోనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉచితంగా మూడు వంట గ్యాస్ సిలిం డర్లు అందిస్తామని, చంద్ర బాబు, పవన్ సారధ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రజల సంక్షే మమే ధ్యేయంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, రాష్ట్రం సంక్షో భంలో ఉన్నా సంక్షేమ పథకా లు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కిందని అన్నారు. అనంతరం ఇంటిం టికి వెళ్లి వంద రోజుల ప్రభుత్వ పనితీరును వివరించి స్టిక్క ర్లను అంటించారు. కార్యక్ర మంలో ఎంపీడిఓ టివి సారథి, శాంతిప్రియ, వీరవల్లి దుర్గా భవాని, ఎంపీటీసీ కోడి ఆది లక్ష్మి, వీరవల్లి చంద్రశేఖర్, టిడిపి రాష్ట్ర నాయకులు మెంటే పార్ధసారథి, కోళ్ల నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, ఎఎంసి మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు, కొల్లిపర శ్రీను, బాలాజీ, కోడి నరసింహం, ఆకుల లీలకృష్ణ, జనసేన టీడీపి బిజెపి





నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వం

## అసలు చర్చే లేని అంశంపై వైసీపీ దుష్ప్రచారం తిరుమల

## లడ్డూపై సిట్ దర్యాప్తులో అన్ని విషయాలు బయటకు వస్తాయి

### విశాఖలో సీఐఐ ఇన్ ఫ్రాస్ట్రక్టర్ సదస్సు అనంతరం మీడియాతో మంత్రి నారా లోకేష్

**అక్షర విజేత:విశాఖపట్నం: జిల్లా ప్రతినిధి:**
విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై అసలు చర్చే లేదని.. వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. చేశారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ జరగనివ్వబోమని స్పష్టం చేశారు. విశాఖ నోవాటెల్ లో సీఐఐ ఇన్ ఫ్రాస్ట్రక్టర్ సదస్సు అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఐదేళ్ల తర్వాత ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు అనేకమంది పారిశ్రామికవేత్తలు, అందుకు కావాల్సిన ఫైనాన్షియర్స్, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా సమ్మిట్ ఏర్పాటుచేసుకోవడం జరిగింది. భవిష్యత్ లో విశాఖకు ఏం చేయాలి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఎలా ముందుకు తీసుకెళ్లాలి, భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో పాటు భోగాపురానికి రోడ్డు, మెట్రో కనెక్టివిటీపై చర్చించడం జరిగింది. అభివృద్ధి వికేంద్రీకరణ భాగంలో ఒక్కో జిల్లాకు ఒక్కో ఫోకస్ ఏరియా గతంలోనే టీడీపీ ప్రభుత్వం రూపొందించింది. గతంలోనే అనేక పెట్టుబడులు వచ్చాయి. వైసీపీ ఐదేళ్ల పాలనలో స్పీడ్ బ్రేకర్ లా అవి ఆగిపోయాయి. వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు ఏం చేయాలనే అంశాలపై కూడా చర్చించడం జరిగింది.గత వైసీపీ పాలనలో వెనుకబడిన ఏపీని ముందుకు తీసుకెళ్తాం:గత ప్రభుత్వం రోడ్లు నిర్మించలేదు, కనీస గుంతలు కూడా పూడ్చలేదు. దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పారిశ్రామికవేత్తలు కూడా వెనక్కి వెళ్లిపోయారు. ఎకనామిక్ యాక్టివిటీ మొత్తం రివైజ్ చేయాలి, మౌలిక సదుపాయాలపై పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాలి. వెనుకబడిన ఏపీని మళ్లీ ముందుకు తీసుకుళ్లేందుకు సమ్మిట్ ద్వారా చర్చిస్తున్నాం. వారి సలహాలతో వాటిని ముందుకు తీసుకెళ్తాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం. ఎవరెక్కువ ఉద్యోగాలు కల్పిస్తే అందుకు తగ్గట్లుగా రాయితీలు కల్పిస్తాం. పెట్టుబడులను పెద్దఎత్తున ఆహ్వానిస్తున్నాం.విశాఖను ఐటీ డెస్టినేషన్ గా తీర్చిదిద్దుతాం:గతంలో అనేక డేటా సెంటర్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాం. గత ప్రభుత్వం పక్కనపెట్టేసింది. రాబోయే రోజుల్లో పెద్దఎత్తున విశాఖలో పెట్టుబడులు రాబోతున్నాయి. విశాఖను ఇతర రాష్ట్రాలతో పోటీపడేవిధంగా చేస్తాం. నిరుద్యోగ యువతకు సొంత రాష్ట్రంలోనే ఉద్యోగాలు కల్పిస్తాం. ఇప్పటికే అనేక ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలతో మేం చర్చించాం. ఇప్పటికే విశాఖలో ఉన్న ఐటీ కంపెనీలతో సమావేశమై వారికున్న సమస్యలపై చర్చించడం జరిగింది. అవన్నీ పరిష్కరించడం జరిగింది. ఓ పెద్ద ఐటీ కంపెనీ 1500 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. వచ్చే ఐదేళ్లలో 20వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం. ఆ కంపెనీకి గతంలో వీధిదీపాలు కూడా వేయలేదు. వారికి కావాల్సిన బస్ సౌకర్యాలు అందజేయలేదు. అవన్నీ క్లియర్ చేశాం. కొంతమంది పారిశ్రామికవేత్తలు కూడా వచ్చారు. ఫీల్డ్ విజిట్స్ కి కూడా వెళ్తున్నాం.

రాబోయే వంద రోజుల్లో ఐటీ పాలసీ తీసుకువస్తాం:
రాబోయే వంద రోజుల్లో ఐటీ, జీసీసీ పాలసీ తీసుకువస్తాం. రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఐటీ పెట్టుబడులు తీసుకువస్తాం. ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై దృష్టిసారిస్తున్నాం. డేటా సెంటర్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నాం. గతంలో ఓ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నాం. దాదాపు లక్ష కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చారు. భూమి కూడా ఇచ్చి శంకుస్థాపన కూడా చేశాం. వైసీపీ ప్రభుత్వంలో నీరుగారిపోయింది. వారందరితో సమావేశమై త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం. గత ఐదేళ్లలో విధ్వంసం : అందజేస్తాం. వారం రోజుల్లో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేస్తాం. పెట్టుబడిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం. గత ఐదేళ్లలో విధ్వంసం చేశారు. ఈడీబీ(ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు)ని రద్దు చేశారు. దీనిని పునరుద్ధరించాం. గతంలో ఐటీ మంత్రి ఎప్పుడూ ఐటీ పరిశ్రమలతో సమావేశం నిర్వహించలేదు. మేం ఫోకస్డ్ గా వెళ్తున్నాం. టాటా ఛైర్మన్ స్వయంగా వచ్చారు. ఇప్పుడు వైజాగ్ గురించి, ఏపీ గురించి మాట్లాడుకుంటున్నారు. గతంలో లులుకు బాబుగారు రెడ్ కార్పెట్ వేసి తీసుకువచ్చారు. 20వేల మందికి ఉద్యోగాలు వచ్చేవి. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత ఏపీలో తప్ప అన్ని రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతామన్నారు. పొరపాటున మళ్లీ సైకో వస్తే పరిస్థితి ఏంటని పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారు.విశాఖ ఉక్కుపై వైసీపీ దుష్ప్రచారం :చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై వారిపై న్యాయబద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మేం ఎవరం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. ప్రజలకు అందుబాటులో ఉన్నాం. ఎన్నికలకు ముందు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మేం మాట్లాడాం. గత ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమను పట్టించుకోలేదు. వారికి కావాల్సిన రాయితీలు ఇవ్వలేదు. మైనింగ్ రద్దు చేశారు. చంద్రబాబుగారు కేంద్ర పెద్దలతో మాట్లాడారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై అసలు చర్చే లేదు. వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ జరగనివ్వబోమని మా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గారు స్పష్టంగా చెప్పారు. కేంద్రం ఇటీవల రూ.500 కోట్ల గ్రాండ్ కూడా ఇచ్చింది. గత ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా రాలేదు.తిరుమల లడ్డూపై సిట్ దర్యాప్తులో అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు.బాబాయి హత్య కేసులో జగన్ రెడ్డి ఎందుకు సీబీఐ విచారణ కోరలేదు. సీబీఐ కోర్టుకు వెళ్లకుండా ఎగ్గొడుతున్నారు. తిరుమల లడ్డూపై ప్రమాణానికి నేను సిద్ధమని సవాల్ చేస్తే.. వైవీ సుబ్బారెడ్డి పారిపోయారు. నెయ్యిని మార్కెట్ ధర కంటే 40 శాతం తక్కువ ధరకు ఇచ్చారు. సిట్ లో అన్ని విషయాలు బయటకు వస్తాయి. వైసీపీ కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఇవాళ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి. రాజకీయాలు కాదు కావాల్సింది.



# చిలకలూరిపేటలో ప్రత్తిపాటి మాతృమూర్తి

## చిన నారాయణమ్మ దశదినకర్మ

### చిన నారాయణమ్మకు పుష్పాంజలి ఘటించిన ప్రముఖులు

**అక్షర విజేత చిలకలూరిపేట**
ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి చిన నారాయణమ్మ సంస్మరణ సభ చిలకలూరిపేట ప్రత్తిపాటి గార్డెన్స్‌లో బుధవారం జరిగింది. సంస్మరణ సభకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఇటీవల అనారోగ్యంతో చిన నారాయణమ్మ మృతి చెందిన సంగతి తెలిసిందే. దశదినకర్మ సందర్భంగా సంస్మరణ సభ ఏర్పాటు చేయగా హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు... చిన నారాయణమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. చిన నారాయణమ్మ కుమారుడు ప్రత్తిపాటి పుల్లారావు, కోడలు వెంకటకుమారితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జీవీ ఆంజనేయులు, బూర్ల రామాంజనేయులు, చదలవాడ అరవిందబాబు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చింతమనేని ప్రభాకర్, తెనాలి శ్రావణ్ కుమార్, కొలికపూడి శ్రీనివాసరావు, తెదేపా సీనియర్ నేత, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్‌రావు మాజీ ఎమ్మెల్యేలు కరణం బలరామకృష్ణమూర్తి, మక్కెన మల్లికార్జునరావు, బొల్లినేని వెంకటరామారావు, నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, దర్శి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, ఎస్పీ కంచి శ్రీనివాసరావు, సినీ నిర్మాత, నటుడు కొల్లా అశోక్‌కుమార్, సహా పలువురు ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు



# రథానికి ప్రమాదంపై క్షుణ్ణంగా విచారణ

# చేస్తాం: కలెక్టర్

**అక్షర విజేత ప్రతినిధి రాయదుర్గం**
కణేకల్ మండలంలోని హనకనహాల్ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి రథానికి అగ్ని ప్రమాదంపై క్షుణ్ణంగా విచారణ చేయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళవారం కణేకల్ మండలం హనకనహాల్ గ్రామంలో ఉన్న రాముడు మరియు హనుమాన్ స్వామి వార్ల ఆలయం వద్ద ఉన్నటువంటి రథానికి అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ పి. జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ం



# రథం ఘటనను ఛేదించిన పోలీసులు..

# అభినందించిన ఎస్పీ

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
కనేకల్లు మండలంలోని హనకనహాళ్ గ్రామంలోని రథానికి నిప్పంటించిన ఘటనను పోలీసులు ఛేదించారు. అదే గ్రామానికి చెందిన వైసీపీ బొడిమల్ల ఈశ్వర్ రెడ్డిని అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ జగదీష్ స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఈ ఘటన వెల్లడించారు. రథం తయారీలో గ్రామస్థుల సహకారం, చందాలు తీసుకోలేదనే అక్కసుతో ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు వెల్లడించారు. కేసు ఛేదించిన పోలీసులను ఎస్పీ అభినందించారు.



# దేశంలోనే నెం.1 రాష్ట్రంగా ఎపి అభివృద్ధికి రూట్ మ్యాప్!....

**చంద్రబాబు నేతృత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు...దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా**

**విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతాం: 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి:విశాఖపట్నంలో డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్, అంతర్జాతీయ స్థాయి డాటా సెంటర్**

**సిఐఐ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ లో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి లోకేష్**

అక్షర విజేత:విశాఖపట్నం: జిల్లా ప్రతినిధి:

దేశంలో నెం.1 రాష్ట్రంగా 2047నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయడానికి రూట్ మ్యాప్ సిద్ధం చేశామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యాన విశాఖ నోవాటెల్ హోటల్‌లో నిర్వహించిన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్‌కు మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరుకాగా, ఆర్ అండ్ బి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల మంత్రి జనార్దన్ రెడ్డి, సిఐఐ ఎపి శాఖ చైర్మన్ వి.మురళీకృష్ణ, జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ బిజినెస్ చైర్మన్ జిబిఎస్ రాజు అతిథులుగా హాజరయ్యారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలు, ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నిర్వహించిన సదస్సుకు జాతీయస్థాయి ప్రముఖ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. సదస్సులో లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన అత్యధిక ప్రాధాన్యత నిస్తోంది. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి గత ప్రభుత్వ చర్యల కారణంగా అయిదేళ్లుగా స్పీడ్ బ్రేకర్లు పడ్డాయి. అన్నివిధాలా నిర్లక్ష్యానికి గురైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నాం. చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగవంతంగా ముందుకు సాగుతోంది. అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రత్యేక దృష్టి:చంద్రబాబునాయుడు నేతృత్వంలో అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రధానంగా మేం దృష్టిసారించాం. అందులో భాగంగా ప్రతిజిల్లాలో ఒక రంగంపై దృష్టిసారించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నాం. కర్నూలు జిల్లాలో రెన్యువబుల్ ఎనర్జీ అభివృద్ధిపై దృష్టి సారిస్తాం. రాబోయే అయిదేళ్లలో 72మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో భాగంగా హైడ్రో, విండ్, సోలార్ విద్యుతుత్పత్తి ప్రాజెక్టులు పెద్దఎత్తున అక్కడకు వస్తాయి. అనంతపురం జిల్లాలో ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్, చిత్తూరు, కడప జిల్లాల్లో ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్, ప్రకాశం జిల్లాలో బయో ఫ్యూయల్, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో క్యాపిటల్ రీజియన్, గోదావరి జిల్లాలో ఆక్వాఉత్పత్తుల పరిశ్రమలను అభివృద్ధి చేస్తాం. రోడ్లు, మౌలిక సదుపాయాలు గత అయిదేళ్లుగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. గోదావరి జిల్లాల్లో గ్రీన్ ఎనర్జీ రంగాన్ని అభివృద్ధి చేస్తాం. దేశంలోనే అతిపెద్ద పెట్రో కెమికల్ కారిడార్ అక్కడ రాబోతోంది. లివిశాఖపట్నంలో అంతర్జాతీయస్థాయి డాటా సెంటర్ : విశాఖపట్నాన్ని ప్రపంచంలోనే నెం.1 ఐటి హబ్‌గా తయారుచేయాలన్నది మా లక్ష్యం. ఇందులో భాగంగా అంతర్జాతీయ స్థాయి డాటా సెంటర్ అభివృద్ధి చేయబోతున్నాం. ఉత్తరాంధ్రను ఫార్మా హబ్‌గా తీర్చిదిద్దుతాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభయ్యాక విశాఖపట్నంతోపాటు ఉత్తరాంధ్ర జిల్లాలు విప్లవాత్మకమైన అభివృద్ధి సాధిస్తాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఎయిర్ కనెక్టివిటీ ఏర్పాటుకు కృషిచేస్తాం. అయితే కేవలం పోర్టులు, ఎయిర్ పోర్టులు ఉంటే మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందినట్లు కాదు. ఆయా రంగాల్లో సాధించిన అభివృద్ధి ద్వారా వచ్చిన సంపద సమాజంలో అన్నివర్గాలకు పంపిణీ చేయడమే అసలైన అభివృద్ధి. దేశంలో 2వ అతిపెద్ద ఎయిర్ పోర్టుగా నేడు హైదరాబాద్ ఎయిర్ పోర్టు అభివృద్ధి చెందింది. దీనిద్వారా సృష్టించిన సంపదతో తెలంగాణా వేగంగా అభివృద్ధి చెందుతోంది. జిఎంఆర్ ఆధ్వర్యాన భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం ద్వారా విశాఖపట్నంలో దేశంలోనే మెరుగైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తాం. ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మహా విశాఖ:విశాఖపట్నాన్ని ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తయారుచేయడమే మా లక్ష్యం. ఆర్థిక రాజధానికి విశాఖపట్నాన్ని అభివృద్ధి చేస్తాం. త్వరలో విశాఖపట్నంలో డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ రాబోతోంది. విశాఖ–చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ పనులను వేగవంతం చేస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నది గతం మాట. ఇప్పుడు చంద్రబాబునాయుడు నేతృత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ముందుకు సాగుతున్నాం. ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలతో త్వరలో కొత్త పారిశ్రామిక పాలసీ, ఐటి, ఎలక్ట్రానిక్స్ పాలసీలు ప్రకటిస్తాం. రాష్ట్రంలో యువ ఐఎఎస్ అధికారి సారధ్యంలో ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు (ఈడిబి)ని పునరుద్ధరించాం. దీనిద్వారా సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ద్వారా పరిశ్రమలకు అవసరమైన అనుమతులు ఇస్తాం. ముఖ్యమంత్రి నేతృత్వంలో ఈడిబి




క్రియాశీలకంగా పనిచేయబోతోంది. ప్రస్తుతం దేశంలో 9వ అతిపెద్ద ఎకనమిక్ సిటీగా ఉన్న విశాఖ పట్నాన్ని రాబోయే అయిదేళ్లలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా తీర్చిదిద్దుతాం. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు జిఎంఆర్ చేస్తున్న కృషి అభినందనీయం. రాష్ట్రంలో రాబోయే అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యసాధనలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి, వికసిత్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని మంత్రి నారా లోకేష్ పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు.

రూ.17వేల కోట్లతో పోర్టుల అభివృద్ధి: మంత్రి జనార్దన్ రెడ్డి రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వాన వేగవంతంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల మంత్రి బిసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.17వేల కోట్ల రూపాయల వ్యయంతో పిపిపి విధానంలో రామాయపట్నం, మచిలీపట్నం, భావనపాడు, కాకినాడ గేట్ వే పోర్టులు శరవేగంగా నిర్మితమవుతున్నాయి. రాష్ట్రంలో నేషనల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ పైప్ లైన్ లో ఉంది. మౌలిక సదుపాయాల వృద్ధిలో భాగంగా ఎయిర్ కనెక్టివిటీ పెంచుతున్నాం. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణం శరవేగంగా సాగుతోంది. గ్లోబల్ మార్కెట్ కు దీటుగా విశాఖపట్నంలో వరల్డ్ క్లాస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేస్తాం. పిపిపి మోడ్ లో క్రిటికల్ ఇన్ ఫ్రా, హౌసింగ్ ప్రాజెక్టులు చేపడతాం. చంద్రబాబునాయుడు మార్గనిర్దేశకత్వంలో ఇన్ ఫ్రా అభివృద్ధిలో భాగంగా విశాఖ చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్ %–% చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్, చెన్నయ్ బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. కొత్తగా గ్రీన్ ఫీల్డ్ పోర్టులు రాబోతున్నాయని జనార్దన్ రెడ్డి చెప్పారు. 18నెలల్లో భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి: ఎంపి భరత్‌రాబోయే 18నెలల్లో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని విశాఖ ఎంపి ముతుకుమిల్లి శ్రీభరత్ పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధిలో విశాఖపట్నం దేశంలో 10వ నగరంగా ఉండగా, ఎయిర్ కనెక్టివిటీ విషయంలో మాత్రం 27వస్థానంలో ఉందని అంటూ ఈ గ్యాప్ ను సరిదిద్దాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక విశాఖపట్నం నుంచి ఇంటర్నేషనల్ ఎయిర్ కార్గో ప్రారంభమైంది. వ్యక్తిగత విద్యుత్ యూనిట్ ఏర్పాటుచేసుకునేలా త్వరలో రాష్ట్రంలో పిఎం సూర్య పథకం ప్రారంభం కాబోతోంది. దీనిద్వారా విప్లవాత్మక మార్పులు రావడంతోపాటు చౌకగా విద్యుత్ లభిస్తుంది. విశాఖ నగరంలో ఇప్పటికే ప్రారంభమైన ఇన్ ఫ్రా ప్రాజెక్టులపై మంత్రి లోకేష్ దృష్టిసారించి, వేగంగా పూర్తిచేసేందుకు సహకరించాలి. షీలానగర్ సబ్బవరం రోడ్డు విస్తరణ పనులు పురోగతిలో ఉన్నాయి. అనకాపల్లి భీమిలి రోడ్డు విశాఖపట్నం నగరం గుండా వెళ్ల ట్రాపిక్ సమస్య ఏర్పడుతోంది. ఈ సమస్య పరిష్కారానికి 12 ఫ్లైఓవర్లు ప్రతిపాదించాం. ఎలివేటెడ్ హైవే రోడ్డు నిర్మించే అంశాన్ని పరిశీలిస్తున్నాం. ట్రాఫిక్ నియంత్రణకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక మార్గాలను అన్వేషిస్తున్నాం. అధునాతన టెక్నాలజీతో హౌసింగ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకురావాలి. మంత్రివర్గంలో యువనాయకత్వంతో విశాఖనగరం వేగవంతంగా అభివృద్ధి సాధించబోతోంది, ఇందుకు పారిశ్రామికవేత్తలు తమవంతు సహాయ,సహకారాలు అందించాలని ఎంపి భరత్ విజ్ఞప్తిచేశారు. సమావేశంలో సిఐఐ విశాఖ జోన్ చైర్మన్ గ్రంధి రాజేష్, ప్రతినిధులు ఈ.శంకర్రావు, వి.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 27 నుంచి ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

అక్షర విజేత విశాఖ బ్యూరో::

ఈనెల 27 నుంచి జిల్లాలో అట్టహాసంగా ప్రారంభం కానున్న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలకు సంబంధించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎం. ఎం హరేందిర ప్రశాంత్ అధికారులను ఆదేశించారు, టూరిజం,పీస్ థీమాతో తొ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లుగా కలెక్టర్ తెలిపారు, ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఆరు గంటలకు స్థానిక ఆర్కే బీచ్ రోడ్డులో అందరి భాగస్వామ్యంతో టూరిజం వాక్ జరుగుతుందని, ఉదయం 9 గంటల నుంచి 12:00 వరకు వివిధ అంశాలపై పోటీలు ఉంటాయన్నారు, ఈ మేరకు సంబంధింత అధికారులను ఆదేశిస్తూ బుధవారం ప్రత్యేక ఉత్తరులు జారీ చేశారు, ఈ కార్యక్రమంలో ప్రజలు, అధికారులు, భాగస్వామ్యులై టూరిజం వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# యస్ఈడి ఏపీ చైర్మన్‌గా దీపక్ రెడ్డి

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి



అనంతపురం జిల్లా రాయదుర్గానికి చెందిన గూనపాటి దీపక్ రెడ్డిని ప్రభుత్వం ఎస్ ఈ ఈ డి ఏపీ చైర్మన్ గా మంగళవారం నియమించింది. ఆయన 2021లో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో అనంతపురం స్థానిక సంస్థల స్థానం నుంచి ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీపక్ రెడ్డి 2020లో పరిపాలన వికేంద్రీకరణ, సీఆర్డీఏ రద్దు బిల్లులపై ఏర్పాటు చేసిన సెలక్ట్ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. జేసీ బ్రదర్స్కి అల్లుడు. టీడీపీలో కీలకంగా ఉన్నారు.ది

# ఉపకార్ ట్రస్ట్, కంచర్ల అచ్యుత రావు గారి ఆధ్వర్యంలో "ఇది మంచి ప్రభుత్వం"

అక్షర విజేత

కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆరిలోవ నెహ్రూ నగర్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, ఉపకార్ ట్రస్ట్ చైర్మన్, ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త, నిర్మాత, సంఘ సేవకులు కంచర్ల అచ్యుతరావు హాజరయ్యారు తెలుగుదేశం పార్టీ నేత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పర్యవేక్షణలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, అతి తక్కువ సమయంలో పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని, అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందిన ప్రజా నాయకుడు మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడని, అదేవిధంగా ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ తో కలిసి రాష్ట్రాన్ని సుభిక్షంగా చేయడంలో ఈ వంద రోజుల్లో విజయం సాధించినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ ట్రస్ ఇన్చార్జి సుధీర్ ,నాగు, 12వ వార్డు జనసేన ఇన్చార్జి పొట్టి అప్పారావు, తెలుగుదేశం నాయకులు రవి, బాల,కుమార్,భాష,వినోద్, పాల్గున్నారు.



# తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం చాగల్లు మండలం దారవరం గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు సంక్షేమం కోసం స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఎంతో కృషి చేశారని కొవ్వూరు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు కొని ఆడారు. తెలుగు జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో. తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు.





## పరిశుభ్రత, పచ్చదనం, దేహదారుద్యం ఆరోగ్యవం తమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయి.... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి..... తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ...







**అక్షరవిజేత,తణుకు:**
స్వచ్ఛత ఈ సేవా కార్యక్ర మంలో భాగంగా మంగళవారం తణుకు నియోజకవర్గం శాసన సభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2కె రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విద్యతో పాటు దేహదారుద్యం కూడా అవస రమని ఈ విషయాన్ని తెలియ చెప్పడానికే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా 2కె రన్ ఏర్పాటుచేయడం జరిగిం దన్నారు. పరిసరాలు పరిశుభ్ర తతో పాటు పచ్చదనంతో ఉం డాలన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయటం, వేరొక రు వచ్చి అనేది ఉండకూడదని మన స్వభావంలో, మన సం స్కారంలో భాగంగా పరిశుభ్రత ఉండాలన్నారు. మనమే చెత్త కు కేటాయించిన ప్రదేశంలో మాత్రమే చెత్తను వేయాలని సూచించారు. విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లను అలవర్చుకోవాలని తద్వారా మంచి సమాజాన్ని నిర్మించు కోగలుగుతామన్నారు. పరిస రాలు పరిశుభ్రంగా ఉంచడం తోపాటు, వ్యాయామం కూడా అలవాటు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలిపారు.తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ మన భారత ప్రధాని సంకల్పంతో ప్రతి ఏటా పరిశుభ్రతా కార్యక్ర మాల పేరిట వివిధ కార్యక్ర మాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. మన స్వభావం లో కూడా మార్పు వచ్చినప్పుడే పరిశుభ్రతను అలవర్చుకోగలమన్నారు. తణుకు పట్టణం పచ్చదనం, పరిశుభ్రతలో ఉత్తమంగా ఉండేదని గత ప్రభుత్వ హయాంలో అది కొరవడిం దన్నారు. మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. పచ్చని చెట్లు భవిష్యత్తును నిర్మిస్తాయని, అన్ని పాఠశాల లు, కళాశాలలో విద్యార్థులకు పరిశుభ్రత వలన కలిగే ప్రయో జనాలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి మంచి పాలన అందించే దిశగా ముందుకు వెళ్తున్నా రని, మన వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈరోజు 2కె రన్ కు వచ్చిన యువత వచ్చే ఎన్నికల నాటికి ఓటు హక్కు ను పొందుతారని, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఒక బాధ్యత గల వ్యక్తిగా మెలగాల్సిన అవసరం ఉందన్నారు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించడానికి విద్యార్థులు పోటీ తత్వంతో ముందుకు వెళ్లాలన్నారు.తణుకు పట్టణంలోని శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల నుండి మున్సిపల్ కార్యాలయం వరకు సుమారు ఆరు వేల మంది విద్యార్థులతో 2కే రన్ పచ్చదనం పరిశుభ్ర తపై ప్ల కార్డులు ప్రదర్శిస్తూ, స్లొగన్స్ ఇస్తూ ఎంతో ఉల్లా సంగా ఉత్సాహంగా కొనసా గింది. 2కె రన్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థు లకు మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో మెమెంటోలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఇన్చార్జ్ ఆర్డిఓ మరియు కె.ఆర్.సి.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నా రాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్, తహసిల్దార్ అశోక్ వర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణంలోని వివిధ కళాశాలల యాజమా న్యాలు, వారి ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు తదిత రులు పాల్గొన్నారు

## ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి.... శాసన సభ్యురాలు దివ్య







**అక్షర విజేత కోటనందూరు.**
ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమ పథకాలతో నవ్యాంధ్ర ప్రదేశ్ పురోభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు.ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల టిడిపి అధ్యక్షుడు గాడి రాజబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యనమల దివ్య కోటనందూరు మండలం కేవో అగ్రహారం, లక్ష్మీదేవి పేట, కె.ఏ మల్లవరం గ్రామాల్లో పర్యటించారు.కేవో అగ్రహారంలో స్థానిక నాయకులు కాపారపుశివకుమార్, యలమంచిలి చిట్టిబాబు,మిరియాల సత్యనారాయణ, యలమంచిలి అప్పల రమణలతో కలిసి ఎన్డీయే కూటమి ప్రభుత్వ వందరోజుల పాలన విజయాలను వివరించారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే అనంతరం ఇంటింటికీ వెళ్ళి వందరోజుల పాలన స్టికర్లు అంటించారు.ఎల్డీపేటలో సీనియర్ నేత మదర్ విద్యాసంస్థల అధినేత పెన్మత్స నాగేశ్వర్రావు ,జనసేన నాయకుడు పెన్మత్స నాగూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదికకు ఎమ్మెల్యే యనమల దివ్య హాజరైయ్యారు.అంతకు ముందు మహిళలు యనమల దివ్యకు మంగళ హారతులతో అఖండ స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి,మోతుకూరి వెంకటేష్,మండల నాయకులు దంతులూరి చిరంజీవి రాజు,పెంటకోట భాస్కర సత్యనారాయణ,గొర్లి అచ్చియ్యనాయుడు అంకారెడ్డి రమేష్, పోతల సూరిబాబు వెలగా వెంకట రమణ, చిటికెల సత్యనారాయణ,ఎర్రా చిన సత్యనారాయణ,షేక్ నవాబ్ జానీ,సామినేని కృష్ణార్జున, బోడపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ పాత్రపై విచారణ చేయాలః- రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

**అక్షరా విజేత రాయదుర్గం ప్రతినిధి**
కనేకల్లు మండలంలోని హనకనహల్ వారి రథం దగ్ధం చేసిన ఘటనలో హెడ్ కానిస్టేబుల్ రఘునాథ రెడ్డి పాత్రపై దర్యాప్తు చేయాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కేసులో 24 గంటల్లో పోలీసులు ఒక నిందితుడిని అరెస్టు చేయడం హర్షణీయమని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గంలో బుధవారం సాయంత్రం విలేకర్లతో సమావేశంలో మాట్లాడుతూ.రాముని రథాన్ని గ్రామంలో వైసిపి నాయకుడు బొడిమల్ల ఈశ్వరరెడ్డి మరికొందరు తగులబెట్టినట్లు స్పష్టమవుతోందని తెలిపారు. పోలీసులు ప్రధాన నిందితుడిని ఒకడిని మాత్రమే పట్టుకోగలిగారని రథాన్ని దహనం చేయడం ఒక్కరితో సాధ్యమయ్యే పనికాదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఇందులో మిగిలిన వారి పాత్రను కూడా పోలీసులు నిర్ధరించాల్సి ఉందన్నారు.
కేసు దర్యాప్తులో భాగంగా గతంలో కనేకల్లులో పనిచేసిన వివాదాస్పద హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి మంగళవారం హనకణహల్ గ్రామానికి రావడం అవమానించినట్లు రెకెత్తిస్తోందన్నారు. వైసిపికి అనుకూలంగా పని చేసిన హెడ్ కానిస్టేబుల్ రథం దహనం కేసులో ముద్దాయిగా భావిస్తున్న వారికి బంధువు అవుతారని అతన్ని హనకనహల్ గ్రామానికి ఎలా తీసుకొస్తారని ప్రశ్నించారు. మంగళవారం ఉదయం నుంచి హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి ఎవరెవరితో మాట్లాడారో కాల్ డేటాను విశ్లేషించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై బురద జల్లడానికి కొందరు వైసిపి నాయకులు కుట్ర పూరితంగా రాముడి రథానికి నిప్పు పెట్టినట్లు అనుమానం వచ్చిందన్నారు. దీని వెనుక ఎవరున్నా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపించి బాధ్యులైన వారందరినీ కఠినంగా శిక్షించాలని కాలవ శ్రీనివాసులు ఆయన డిమాండ్ చేశారు.



## సంఘమిత్ర విద్యాలయంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం ధూభ చర్ల సంఘమిత్ర విద్యాలయంలో బుధవారందస్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా దూబచర్ల లో శ్రీ సంఘమిత్ర విద్యాలయా నందు దూబచర్ల గ్రామ సెక్రెటరీ బి. రత్నం అధ్యక్షతన త్రిబుల్ ఆర్ రెడ్యూస్, రీ యూస్, రీసైకిల్ వర్క్ షాప్ ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థలతో రీ యూజ్ అయ్యేలాగా వస్తువులను తయారు చేయటం వర్క్ షాప్ లో నేర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ ఓ అద్భుతమైన రసాయన సమ్మిళిత పదార్థము. దీనితో అనేక వస్తువులు తయారు చేయవచ్చును. ఇవి అత్యంత అందంగాను, రంగురంగులతో వుండి అత్యంత చౌకగా వుండటంతో ప్లాస్టిక్ ప్రపంచ వ్యాప్తంగా బాగా ప్రచారంలోకి వచ్చింది. దీనితో తయారు కాబడని వస్తువంటూ ఏది లేదు. స్వతహాగా ప్రాస్టిక్ విష పూరితము కాదు, ఆరోగ్యానికి హాని కరము అంతకన్నా కాదు. కాని వాటి వ్యర్థ పదార్థాల వలన పర్యావరణానికి కలిగే ముప్పు అంతా ఇంతా కాదు. ఆ ముక్కు నుండి మనము విముక్తి పొందాలంటే రెడ్యూస్, రియూజ్, రీసైకిల్, చాలా ప్రాధాన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్డ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ వీరభద్రరావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

